## కార్గిల్‌లో కాళ్ళుపట్టుకొని కచ్‌లో దూకినారు
## కచ్‌లో రాజీపడి కాశ్మీర్‌లో జొరబడ్డారు
## యుద్ధవిరమణ కంగీకరించి దాన్ని ఉల్లంఘించారు

# ఇట్టివారితోనా మనకు పొత్తు?
# చర్చలకువెళ్లినా యుద్ధసన్నద్ధత తప్పదు!

మౌనం, పర్చిమౌనంపుట్టి, పాక్ ప్రభువులు పుట్టినారు. కచ్ తరువాత చేసి నట్టే టాష్‌కెంట్ సమావేశం విషయం లో చేయదలచుకున్నారు.

అన్నివిధాలా మళ్ళీ దండయాత్రకు, దొంగవేషాలకు, వగటిదోపిళ్ళకు సైని కుల్ని సిద్ధంచేస్తున్నారు. మన ప్రధాని మద్రాస్ బహిరంగసభలో నవంబర్ 20న సుడివినట్లు పాకిస్తాన్ అత్యధికంగా యుద్ధ యత్నాలు చేస్తున్నది; ఆ యు ధా ల ను, మందుగుండుసామ్మగిని పోగుచేస్తున్నది. దొంగసైనికులను అనేకమందిని తర్ఫీదు చేస్తున్నది; ఆక్రమిత కాశ్మీర్‌లో వేలమం దిని తయారు చేస్తున్నారు. ఇందుకుతోడు, లద్దాఖ్‌లో, సిక్కింలో చైనా సరిహద్దులందు చేసేయుద్ధయత్నాలు మనజాతీయ స్థావరా నికి గొప్పఅపాయాన్ని తెచ్చిపెడుతున్నవి; అందువలన, మనం రక్షణ ప్రయత్నం ఎంతచేసినా చాలదు. (ఈ పంక్తులు పాఠ కులకందేలోపున సమరం రెండురంగాల లోనూ ఆరంభమైతే ఆశ్చర్యపడము.)

ఇనప్పటికీ వేసరతుగా టాష్‌కెంట్ చర్చలకు వస్తానని తన తాబేదార్‌ద్వారా పాక్ డిక్టేటర్ వర్తమానం పంపినాడు. ఇది మాస్కోలో మన కృష్ణమాచారివుండ గానే తెలియవచ్చింది. అంతకుమునుపే, పాక్ ప్రయత్నాలను గమనించిన మన ప్రధాని కాశ్మీర్ చర్చనైతే టాష్‌కెంట్ రాను–పొమ్మన్నాడు. ఇంకేదైనా విష యాలు చర్చించేట్టుంటే అది వేరేవిషయ మనికూడా అన్నాడాయన.

అసలిందులో మనం గ్రహించవలసిం దేమంటే, పాక్ వినయం ధూర్తలక్షణంగా మారడం. కార్గిల్ లో కాళ్ళుపట్టుకుని, కచ్‌లో దూకినారు. కచ్‌లో రాజీ పడి,

### పాలెం.. పాలెం.. కేశవబ్రహ్మరి

రహస్యంగా తయారీచేసి కాశ్మీర్‌లో జొర బడ్డారు. పిదప యుద్ధవిరమణకంగీకరించి వందలసార్లు దాన్ని ఉల్లంఘించారు. ఇట్టి వారితో మనకు పొత్తా?

కాని మన స్నేహితులు పిర్పరచేసంప్ర దింపులకు రామని ఎట్లా అనగలము? అందువలన, లాంఛనం కోసం చర్చలకు వెళ్ళినా, మనం యుద్ధసన్నద్ధులమై వుండ వలసినదే.

రష్యన్లవంటి మిత్రులను మనం కాదన లేము. ఎందుకంటే, కృ ష్ణ మా చా రి మాస్కోలో (నవంబర్ 17 న) తెలియ జేసినట్లుగా ''మనకూ – పాక్ సేనకూ వచ్చిన సంఘర్షణ సమయంలో, ఇతర మిత్రులవలెగాక, సోవియట్ యూనియన్ వారు ఇండియాకు సాయాన్ని ఆపలేదు. ఇందులోనేవున్నది వారి ఆధిక్యం.'' ఇది అక్షరాలా నిజం.

అంతకుమునుపే (నవంబర్ 16 న) ఇక్కడ మన పార్లమెంట్ సమావేశంలో ప్రసంగిస్తూ, మన ప్రధాని రష్యా మనకు సంకట సమయంలో చేసిన సాయాన్ని బ్రహ్మాండంగా ప్రశంసించారు: ''ఆ గడ్డు రోజులలో సోవియట్ యూనియన్ వలన పొందిన సాయాన్ని మనం మరువడం అసంభవం.''

అటువంటి మిత్రులు ఏ ల్చి న పు డు రామంటే న్యాయమా?

• • •

ఇంతకూ మనల్నిద్దరినీ, యింతింత వైరుధ్యాలు గలవారిని ఏకం చేయవలెనని సంకల్పించే రష్యా అంతర్యం?

'న్యూటైమ్స్' చదివితే బోధపడుతుంది. ఇందులో రష్యా ప్రభుత్వ వాణి వినిపి స్తుంది. నెం. 38 గల సెప్టెంబర్ 22 వ తేదీ సంచికలో (ఇది వారపత్రిక) ఏడెని మిది పేజీలలో డి. వోల్‌స్కీ అనే రచ యిత భారత–పాక్ సమరాన్ని వివరిస్తూ చక్కని చిత్రణచేశాడు. ఎంతటి రాజకీయ దక్షత, నేర్పు, కూర్పులో నైపుణ్యం, నిగ్రహశక్తి ఆ రచనలో ప్రదర్శింపబడి నదో గమనించేసరికి రష్యా నాయకులందు గల్గిన సామ్యభావ ప్రకటనలోని నవ్యత్వం ద్యోతకమైనది. వ్యాసమంతటిలోనూ (1500 మాటలుంటాయి రమారమి) ఒక పొల్లు మాటలేదు. తిట్టి, మళ్లీ తిట్టించుకునే అల వాటు అబ్బినవారు ఇంత పొంకంగా,

—తరువాత 11-వ పేజీలో



కావలి విశ్వోదయవారి 'జవహర్ భారతి'కి నడక నేర్పి, ఒ, న, మ లు దిద్దించిన ప్రజ్ఞాశీలురు, మాజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎం. జి. సి. టెంపో. వీరి ముందున్నది కాలేజీ లైబ్రరీలో నెలకొల్పిన వీరి శిలాప్రతిమే. శ్రీ టెంపో వ్రాసిన 'ది ప్రాబ్లం ఆఫ్ గుడ్' అనే ఆంగ్ల జటిల గ్రంథాన్ని విశ్వోదయవారు ప్రచురించివున్నారుకూడా.

## లోకసంచారి

# విదేశీ సాయంలోని మర్మం

స్మిత్తుకు మతిపోయింది. అనకట్ట లను–రిజర్వాయిర్లను ధ్వంసం చేస్తానంటు న్నాడు. తానిక సంపూర్ణంగా ధ్వంసమై పోతాడు. ఆంగ్లుల ఒత్తిడికీ, ఆఫ్రికన్ల ఆందోళనకూ 'స్మిత్‌రాజ్యం' నిల్వదు. ద. ఆఫ్రికా, పోర్చుగల్ కలిసివస్తే, వెన్వెంటనే అపఖ్యాతి రావలసినంత కలిసి వస్తుంది. ఇంత ఉపద్రవండి స్మిత్‌పాలన భద్రంగా బ్రతకడం దుస్తరం.

• • •

ఇండోనిషియాలో, బంది మాశీవింగ్ (గొప్పవాడు) సుకర్ణాయు ఆర్మీకి అడుగు లొత్తి మడుగులొత్తి మాజీమిత్రులైన పచ్చి కమ్యూనిష్టులందర్నీ (మందిరకం అక్కడ వున్నట్లు మనకు తెలియదు) ప్రభుత్వశాఖ లన్నింట్లోనుంచీ, ప్రజాహిత సంస్థల న్నింట్లోనుంచి పెరి పారవేస్తున్నాడు. స్వయంకృతా పరాధానికి స్వయంగా ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నాడు.

• • •

జొపాన్ వర్తకంలో మనకు మళ్ళీ ఇరువు పుడుతుందట. అమెరికా ఒత్తిడివల్ల అది అగినమాట అబద్ధమట. అగిందినిజమే గదా! అగిందికూడా అబద్ధమనలేదు నయం.

ఎవరిమాట ఎవరువింటే మనకేమి, వినకుంటే మనకేమి? నిండా మునిగిన వానికి చలి ఎక్కడిది? మనకు యిస్తే అరువు తీసుకుంటాం. ఇవ్వకుంటే కాళ్ళు పట్టుకోము.

• • •

ఎందుకంటే ఈ సాయంలోని మర్మం మనకు తెలిసిపోయింది. పరమటి సీమ లిచ్చినా, తూర్పుసీమలిచ్చినా ఆ సాయంతో సాయమిచ్చే దేశంలో సామగ్రిని కొను గోలు చేయవలెను. వరల్డ్‌బ్యాంక్ తదితర ప్రపంచసంస్థలు యిచ్చే రుణాలైతే, ఎర్రటి సీమలను మినహాయించి మిగిలిన సీమ లలో ఎందులోనైనా కొనుగోలు చేయ వచ్చును. సాయంవల్ల ఎగుమతులకు పెట్టు బడి లభిస్తుంది. సాయం పరమటి సీమల నుంచి తగ్గితే, ఎక్కువ ఎగుమతులుచేసి, కొనుగోలు శక్తిని పెంచుకోవలెను. శ్రమ ఎక్కువ. ఎంతమనం ఎగుమతు లెక్కువ చేసినా పరమటి సీమలలో మన ఎగు మతుల ఆవసరానికి పరిమితులున్నవి. ఒక స్థాయి దాటినమీదట ఇక పదేండ్ల

—తరువాత 11 వ పేజీలో




మన వ్యవసాయదారుల్ని చూచి మనం గర్విస్తున్నాం. వారి చేతులే మనకు పంటలను తెస్తున్నాయి. మన సరిహద్దు ప్రాంతాలను కాపాడుతూ, పోరాడుతున్న యోధులకు ఆహారాన్ని తెస్తున్నాయి. యంత్రాల వెనుక పనిచేస్తున్న పనివారలకు ఆహారాన్ని తెస్తున్నాయి. ఇంకా అధికమైన ఆహారాన్ని తెస్తున్నాయి. మనం ఈవిధంగానే స్వయం శక్తిపై ఆధారపడి ఉండవచ్చును. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడానికి తక్కువ ఖర్చుపెడితే, రక్షణ కార్యాభివృద్ధికి ఎక్కువ ఉంటుందని, మన వ్యవసాయ దారులకు తెలుసు. అవును. మన వ్యవసాయదారులు దేశానికి సేవచేస్తున్నారు. మీరు చేస్తున్నారా?

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

DA-65/P 7

★ ★ దురహంకారి, దుష్టజంతువు ★ ★

# చిరుతపులి : దాని స్వభావం



తాను ముద్దుగా చాకుకున్న చిరుతపులితో డాక్టరు సీతారామరావు

డాక్టరు పి. సీతారామరావు

చిరుతపులి అతి ప్రమాదకరమైన జంతువు. తన సరదాకోసం ఊర్కినే జీవహింస చేస్తుంది. అడవిలోనిలేడి, దుప్పి నుండి ఊరిలోని కుక్క, పిల్లి, గాడిద, పంది వరకు, ఆఖరకు కోడి దొరికినా సరే చంపేస్తుంది.

అడవుల్లో కొంతమేర తన సామ్రాజ్యంగా చేసుకొని, విచ్చలవిడిగా తిరుగుతూ నీడలా నిశ్శబ్దంగాను—పాములా మృదువుగాను జరిగి అకస్మాత్తుగా మీదకుగెంతి చంపుతుంది. అడవుల్లోవుండేచిరుత తుంగ దుబ్బ చాటున నక్కో, లేక చెట్లమీదపొంచి వుండో కంటికి కనబడకుండానే మెరుపులా మీదకు గెంతుతుంది.

ఇది అతిసాహసి. జిత్తులమారి. ఎత్తుకు పైఎత్తువేస్తూ శక్తి, యుక్తి, ధైర్యం, స్థైర్యం కలిగి ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వుతుంది. చీకట్లోకూడా బాగా చూడగల్గుతుంది కనుక రాత్రివేళల్లోనే ఎక్కువగా వేటాడుతుంది.


మనుష్యులమీదకు దూకితే దాని ప్రయత్నమంతా తన ముందరిపంజాతో కళ్ళను పీకాలని, నోటితో మెడను లంకించుకోవాలనీ, వెనకకాళ్ళతో పొట్టను చీల్చాలని.

ప్రఖ్యాతి చెందిన వేటగాళ్ళందరూ చెప్పినదొకటే: చిరుతపులి అతి ప్రమాదకరమైనజంతువు. దీనిలో అవంతయినా అసత్యం లేదు. ఎత్తులోను, బరువులోను పులికన్నా యిది చిన్నదైనా శక్తివంతమైందని చెప్పొచ్చు. యుక్తిగా తెలివితేటలతో ఏపనిచేసినా ఒక నిర్ణీతమయిన పద్ధతిప్రకారం ముందాలోచనతో చేస్తుంది. పెద్దపులి దొడ్డజంతువయితే, ఇది అమిత దురహంకారి, దుష్టజంతువూను. పులి తన దేహదారుఢ్యంమీద ఆధారపడి ధైర్యంగా పోరాడుతుంది. ఇదితన ఆహారాన్ని వేటాడటానికి ముందు ఎంతో తెలివిగా చాణుక్య చతురతతో పరిస్థితులను వేరీజు చేసుకొని అందుకు అనువుగా, సమయోచితంగా వ్యవహరిస్తుంది. గాలివాటం తనకు అనుకూలంగా లేకపోతే తన వాసన, తను వేటాడబోయే జంతువు పోల్చకుండా ఆ జంతువు పేడలోనేపొర్లాడి అనుమానం కలగకుండా చేసుకుంటుంది.

మన అడవుల్లోవుండే జంతువులన్నింటిలోనూ ఇది చాలా అందమైనది, ఆకర్షణీయమయినదీను. ముదురు పసుపు పచ్చ మీద కానంత నల్లటిమచ్చలుంటాయి. పులి తన తలను దాచుకోలేనితావున ఇది తన శరీరాన్నంతా యిమిడ్చి, మిట్టపల్లాలు, రాయి రప్పా, గడ్డి కంపల చాటునక్కి, అడుగులో అడుగు వేసుకుంటూ జంతువును సమీపిస్తుంది. అవసరమయితే 40 అడుగుల దూరంనుండికూడా దూకగలదు. శరీరంలోని ప్రతిఅంగమూ దీనికి అన్ని విధాల తోడ్పడుతుంది. అతి సూక్ష్మదృష్టి గలది. సున్నితమైన శబ్దాలనుకూడా వినగల్గిన శక్తి, కరుకైన కోరలూ, వాడియైన గోళ్ళు, బలిష్ఠమయిన దవుడలు, రంపాలులా పనిచేసే మూతి మీసాలు—అన్నీ పొంది వుండి వేటాడేందుకు అనువుగా అమిరాయి. తన వన్నెకూడా పరిసరాల్లో కలిసిపోవడానికి అనువుగా వుంటుంది.

ఇది అతి మెలకువయిన జంతువు. తనను వేటాడుతున్నారని తెలిస్తే తుప్పల మాటునా, పొదలమాటునానక్కి కదలకా మెదలకా పొంచివుండి వేటగాడు తనకు అందుబాటులోకి వచ్చాక పిడుగులా ఒక్కవుదుటున మీదకుదూకుతుంది. ఒక్కొక్కసారి చెట్టెక్కి దారికడ్డంగావుండే కొమ్మల మీద అణిగిపోయివుంటుంది. వేటగాడు చూడకుండాపోతే అదృష్టవంతుడే. కళ్ళూ కళ్ళూ కలిశాయంటే పిడుగులా మీదకు గెంతిందన్నమాటే. క్షణంలో కాల్చగలిగితేనే (Quickest of the quick shooting) వేటగాడి మనుగడ. నేలమీద ఎంత సులభంగా మసలగలదో చెట్లమీద

—తరువాయి 10 వ పేజీలో




# గ్రంథ సమీక్ష

## ఉదయగిరి దుర్గము

(చారిత్రక ఖండకావ్యము)

గ్రంథకర్త: శ్రీ అగస్త్యరాజు సర్వేశ్వరరావు; మూల్యము: రూ 1-25; ప్రాప్తిస్థానం: గ్రంథకర్త, క్రొత్తపాళెం, గూడూరుతాలూకా, నెల్లూరు జిల్లా.

నెల్లూరు మండలములో ఉదయగిరి ఒక తాలూకా కేంద్రం. ఆ నగరప్రాంతంలో నేడు కనుపిస్తున్న శిథిల కళాఖండాలు ఒకనాటి ఆ దుర్గ వైభవాన్ని చాటుతున్నాయి. గ్రంథకర్త ''విజ్ఞప్తి''లో ''ఈ నగర శిథిలములఁదిలకించినపుడు నాలోఁగల్గిన భావములే ఈ రచనకు నిదానములు'' అని చెప్పియున్నాడు. విశేషించి కవి ఆ ప్రాంతీయుడే అగుటవల్ల దాని పుట్టుపూర్వోత్తరాలను యథాతథంగా చిత్రించగలిగాడు.

ఈ ఖండకావ్యము 1. పరిచయము, 2. ఉద్వేగము, 3. అభ్యుదయము, 4. ప్రళయము, 5. నిర్వేదము అని ఐదు భాగాలుగా విభజింపబడింది.

(1) ప్రథమ భాగములో కవి దుర్గ పూర్వవైభవాన్ని తిలకించటానికి వెళ్లటం, అక్కడ మర్త్యరూపములోవున్న ఒక దివ్యమూర్తిని చూడటం, ఆ మూర్తిని వాయుదేవునిగా గుర్తించటం, తదుపరి వారిరువురు పరస్పర పరిచయపూర్వకంగా మాట్లాడుకోవటం అన్న విషయాలు క్రమంగా వర్ణింపబడ్డాయి.

(2) ద్వితీయభాగములో పవనుడు కవికి తద్దుర్గపురా వైభవాలను వివరిస్తూ అచ్యుతరాయల కాలమునాటి విశేషాంశాలను పేర్కొంటాడు. ఈ సందర్భములో అప్పటి అమోఘ శిల్పచాతురికి తావలమైన 364 దేవళాలు తురుష్కులదాటికి గురికావటం, అవక్ర పరాక్రమముతో వైరుల నదిర్చిన వీరవరుల సాహసోపేతచర్యలు, కృష్ణరాయలు అచ్యుతరాయలను జయించి తిరిగి అతనికే రాజ్యాన్ని అప్పగించటం అను అంశాలు వివరింపబడ్డాయి.

(3) తృతీయభాగములో ఉదయగిరి దుర్గమందలి చదునోకొండు కోటల అభ్యున్నతి, అగస్త్య రాజకులానికిచెందిన చెన్నరాజు దుర్గపాలనలోచూపిన పాటవము, రాజులు తమ పరిపాలనలో ప్రదర్శించిన ధార్మికత్వము, ప్రజల సుఖజీవనము, కవులు, గాయకులు మొదలగువారి కళావైభవాలు వివరిస్తూ అచట శిల్పనిర్మాణమున శిల్పులు ప్రదర్శించిన ప్రతిభను విశేషించి వర్ణించటం జరిగింది.

(4) చతుర్థభాగమున తురుష్కులు ఉదయగిరిని ముట్టడించగా తెలుగువీరులు చూపిన బలపరాక్రమాలు, తుదకు శత్రుతంత్రానికి లొంగి ఉదయగిరి దుర్గము పతనం కావటం, అచటి దేవళముల విధ్వంసనము మొదలగు విషాదకర చారిత్రక పరిస్థితులు చిత్రీకరింపబడ్డాయి.

(5) పంచమ భాగములో దుర్గపతనా

—తరువాయి10.వ పేజీలో

